# డిసెంబర్‌లో బల్దియా ఎన్నికలు..?

- దీపావళి తర్వాత షెడ్యూల్ విడుదల
- సర్వం సిద్ధం చేస్తున్న ఎన్నికల సంఘం
- నేడు జరిగే కేబినేట్‌లో కీలక చర్చ




ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ నగరపాలక సంస్థ ఎన్నికలకు (జిహెచ్‌ఎంసి) రంగం సిద్ధమైంది. డిసెంబర్ తొలి వారంలో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం యోచిస్తోంది. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. ఎన్నికల అధికారుల నియామకం, శిక్షణ, ఓటరు లిస్టు సవరణ, తుది జాబితా ప్రకటనపై నిర్ణయం తీసుకున్న ఎస్ఇసి పార్థసారధి గురువారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. ఆయా పార్టీల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణకు ఎటువంటి అభ్యంతరం లేదన్న పార్టీలు పలు అంశాలను లేవనెత్తాయి. ఓటరు లిస్టు సవరణతో పాటు వార్డుల విభజనలో అవకతవకలను సరిచేసిన తర్వాతే నోటిఫికేషన్ విడుదల చేయాలని ఎస్ఇసికి స్పష్టంచేశారు. మరోవైపు గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ గురువారం మంత్రిమండలి సమావేశం నిర్వహిస్తున్నారు. కేబినేట్ ఎజెండాలో ఇతర అంశాలున్నా.. బల్దియా ఎన్నికలపైనే ప్రధానంగా చర్చించనున్నట్లు తెలిసింది. అన్నీ అనుకున్నట్లు జరిగితే దీపావళి తర్వాత ఒకటి రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదలవుతుందని బల్దియా ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

జిహెచ్‌ఎంసి ఎన్నికలను అధికార పార్టీతో పాటు బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. దుబ్బాక ఉప ఎన్నికలో విజయం సాధించిన బిజెపి అదే జోష్ బల్దియాలో కొనసాగించాలని భావిస్తోంది. అందుకు రెండు నెలల క్రితం నుంచే పార్టీ నేతలు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. 150 డివిజన్లలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ దాదాపుగా పూర్తయినట్లు ఆపార్టీ నేతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఈసారి బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపుతుంది. ఇప్పటికే పలుమార్లు సమావేశం నిర్వహించిన పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి అభ్యర్థుల ఎంపిక, ప్రచారం, ఇతర బాధ్యతలను ముఖ్య నేతలకు అప్పగించారు. మల్కాజ్‌గిరి ఎంపి రేవంత్ రెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. టిజెఎస్, తెలంగాణ ఇంటిపార్టీతో పాటు వామపక్ష పార్టీలు కూడా ఈ ఎన్నికల్లో బరిలోకి దిగనున్నాయి. జనసేన పార్టీ కూడా బల్దియా పోరులో ఉంటుందని వార్తలు వినిపిస్తున్నాయి.

గ్రేటర్ హైదరాబాద్ నగరపాలక సంస్థ పరిధిలో వార్డుల విభజనలో పొరపాట్లు జరిగినట్లు ఫోరం ఫర్ గుడ్‌గవర్నెన్స్ సంస్థ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఈ లోపాలను సరిదిద్దాలని విజ్ఞప్తి చేసినట్లు సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. వార్డుల వారీగా ఈనెల 7న జారీచేసిన ఓటరు పట్టికలను పరిశీలిస్తే వార్డుల విభజన చట్టంలో పేర్కొన్న విధంగాలేదని ఆక్షేపించింది. ఈ సందర్భంగా గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి పద్మనాభరెడ్డి మాట్లాడుతూ.. కొన్ని వార్డుల్లో ప్రజలకు నష్టం, మరికొన్ని వార్డుల్లో ప్రజలకు లాభం కలుగుతుందని తెలిపారు. చట్టం ప్రకారం వార్డు వారీగా సగటు ఓట్లు 49,360 కాగా.. 140 వార్డుల్లో ఉండాల్సిన ఓటర్ల కంటే ఎక్కువగా లేదా తక్కువగా ఉన్నట్లు స్పష్టమవుతోందన్నారు. కేవలం పది వార్డుల్లో మాత్రమే చట్టం ప్రకారం ఓటర్లున్నారని సంఘం కార్యదర్శి పద్మనాభరెడ్డి తెలిపారు. వార్డుల విభజనలో అసమతుల్యం కారణంగా ఆయా వార్డులకు బడ్జెట్ కేటాయింపుల్లో వ్యత్యాసాలు భారీగా ఉండి ఆయా ప్రాంతాల ప్రజలకు అన్యాయం జరిగే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఉదాహరణకు మైలార్‌దేవ్‌పల్లి (59) వార్డులో 79,290 మంది ఓటర్లుండగా.. రామచంద్రాపురం (112)లో 27,831 మంది ఓటర్లున్నారన్నారు. బాధ్యతారాహిత్యంగా వార్డుల విభజన చేపట్టడం వల్లే ఈ అక్రమాలు వెలుగుచూశాయన్నారు. వార్డుల విభజన సక్రమంగా చేసేందుకు 5 సంవత్సరాల సమయం ఉన్నప్పటికీ జిహెచ్‌ఎంసి ఏమీ చేయలేక మళ్లీ అదే తప్పు చేస్తుందని ఆరోపించారు. జనాభా ప్రాతిపదికన వార్డుల విభజన జరగాలని కోరారు. వార్డుల వారీగా ఓటర్ల విభజన సరిచేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలివ్వాలని ఫోరం ఫర్ గుడ్‌గవర్నెన్స్ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరినట్లు తెలిపారు.

# పవర్‌లూం కార్మికులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- 26న సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జీవనోపాధి కోసం వలసొచ్చి అద్దె ఇంట్లో నివాసముంటున్న పవర్‌లూం కార్మికులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పద్మనగర్‌లో నిర్వహించిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న కార్మికులకు ఇంటి అద్దెలు భారంగా మారాయన్నారు. అద్దెలు కట్టలేక వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్మికులు ఎవరైనా చనిపోతే అద్దె ఇంటి యజమానులు ఉండనివ్వడం లేదని, దీంతో వారు రోడ్డున పడాల్సి వస్తోందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్పు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 26న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పెండెం రాములు, పసునూరి యోగానందం, బోనగిరి రాములు, దశరథ గంజి గిరి తదితరులు పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE X ADDITIONAL DISTRICT JUDGE CUM MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL, VISAKHAPATNAM AT ANAKAPALLI**

**I.A. No. 1073/2018 in M.O.P. No. 467 /2016**

**Between:**
Smt. Batchala Kameswari and others ... **Petitioners**
**And:**
Sri Ponigoti Anjayya and others ... Respondents

**To: Respondents 1 and 2:**
1. Shri Ponigoti Anjayya, S/o. Late Mallesh, Hindu, aged 57 years, Driver of Lorry No. AP 16 TW 5236, D.No.4-136-5, Marriguda Village and Mandal, Nalgonda District, Telangana State; and
2. Smt. Sandhya Bujinuru, W/o. Venkat Reddy, Hindu, aged about 41 years, Owner of Lorry No. AP 16 TW 5236, D. No. 7-3-229, Saraswathi Nagar, Bairamalguda, Saroornagar, Hyderabad.

**NOTICE**

Please take notice that the Petitioners filed the above Interim Application in the Honourable Court for setting aside the dismissal order dated 3-5-2018 and the same is posted to **24-12-2020** for notice and your appearance at **10-30 a.m.** on the even date. If you fail to appear on the said date either in person or through authorized representative, etc. the Interim Application will be decided in your absence ex parte.

BY ORDER OF THE HONOURABLE COURT
**C.S.RAO,**
ADVOCATE FOR THE PETITIONER
VISAKHAPATNAM

# నిడమనూరులో టిఆర్ఎస్ కార్యకర్తల హంగామా

- తహశీల్దార్‌లో కాంగ్రెస్ నాయకులపై దాడి
- కార్యాలయంలోని సామగ్రి ధ్వంసం
- ఉద్దేశపూర్వకంగా ఘర్షణకు దిగారు : టిపిసిసి చీఫ్ ఉత్తమ్



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నల్లగొండ జిల్లా నిడమనూరు తహశీల్దార్ కార్యాలయంలో టిఆర్ఎస్ నాయకులు హంగామా సృష్టించారు. అర్హులైన వరద బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ టిపిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ తమ కార్యకర్తలతో కలిసి గురువారం తహశీల్దార్ కార్యాలయంలో మిర్యాలగూడ ఆర్‌డిఒ రోహిత్‌సింగ్‌తో మాట్లాడేందుకు వచ్చారు. విషయం తెలుసుకున్న స్థానిక టిఆర్ఎస్ నాయకులు అక్కడికి చేరుకుని ఉత్తమ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, ఇతర నాయకులపై దాడి చేశారు. తహశీల్దార్ కార్యాలయంలోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. అధికారులు ఎంత వారించినా వినకుండా హంగామా సృష్టించారు. దాంతో టిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య పెద్ద ఎత్తున వాదోపవాదాలు జరిగాయి. పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని అక్కడి నుంచి పంపించేశారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. వరద బాధితులందరికీ న్యాయం చేయాలని నల్లగొండలో కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఇదే విషయంపై బాధితులతో పాటు అధికారులను కలిసేందుకు తాము వస్తే కొందరు టిఆర్ఎస్ నాయకులు ఉద్దేశపూర్వకంగా ఘర్షణకు దిగారని చెప్పారు.

![VISTA]

# విస్టా ఫార్మాసిటికల్స్ లిమిటెడ్

టిఎస్ఐఐసి, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గోపలయిపల్లి, నార్కట్‌పల్లి, నల్గొండ (జిల్లా), తెలంగాణ-508254 ఫోన్.నం.: 040-23741585, ఫ్యాక్స్.నం.: 040-23741585, ఇ-మెయిల్: admin.hyd@vistapharmaceuticals.com,
CIN No.L24239TG199IPLC012264
కార్పొరేట్ కార్యాలయం చిరునామా: 7-1-212/ఎ/70, ప్లాట్ నం: 85, శివ్‌బాగ్, అమీర్‌పేట, హైదరాబాద్-16

**సెప్టెంబర్ 30, 2020 న ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరాలు**

(షేర్ డేటా మినహా రూ.లక్షలలో)

| క్ర. సం. | వివరాలు | ముగిసిన త్రైమాసికం | ముగిసిన అర్ధ సంవత్సరం | ఇంతకుముందు సంవత్సరంలో ముగిసిన త్రైమాసికం కొరకు |
|---|---|---|---|---|
| | | 30.09.2020 | 30.09.2020 | 30.09.2019 |
| | | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి |
| 1 | కార్యకలపాల నుండి మొత్తం ఆదాయం(నికర) | 40.85 | 40.85 | 809.48 |
| 2 | పన్ను తరువాత సాధారణ కార్యకలపాల నుండి నికర లాభం/(నష్టం) | 36.06 | -110.06 | 10.07 |
| 3 | పన్నుకు తరువాత వ్యవధికి నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత) | 36.06 | -110.06 | 10.07 |
| 4 | ఈక్విటీ వాటా మూలధనం | 735.88 | 735.88 | 607.31 |
| 5 | రిజర్వులు( ముగిసిన గత సంవత్సరం యొక్క బ్యాలన్స్‌షీట్‌లో చూపించిన పునర్మదింపు రిజర్వు మినహాయించి) | 36.06 | -110.06 | 10.07 |
| 6 | వాటా ప్రకారం ఆదాయం(అసాధారణ ఐటంలకు ముందు) రూ. | | | |
| | బేసిక్: | 0.11 | -0.34 | 0.03 |
| | డైల్యూటెడ్: | 0.11 | -0.34 | 0.03 |
| 7 | వాటా ప్రకారం ఆదాయం(అసాధారణ ఐటంల తరువాత) రూ. | | | |
| | బేసిక్: | 0.11 | -0.34 | 0.03 |
| | డైల్యూటెడ్: | 0.11 | -0.34 | 0.03 |

**గమనిక:** (1) సెబి (లిస్టింగ్ మరియు ఇతర బహిర్గత అవసరాలు) రెగ్యులేషన్స్, 2015, యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజ్‌లతో త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరం యొక్క ఆర్థిక ఫలితాలకు వివరణాత్మక పార్మాట్ ఉంది. (2) పైన ఆడిట్‌చేయబడిన ఫలితాలు ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి, పరిగణించబడి మరియు 12.11.2020 న జరిగిన సమావేశంలో అమోదించబడినవి.. 3) సెగ్మెంట్ నివేదిక: కంపెనీ బిజినెస్ కార్యకలాపాలు సింగిల్ ప్రైమరీ బిజినెస్‌లో పడిపోయి అనగా "ఫార్మాసిటికల్స్ ఫార్ములేషన్స్" చార్టెడ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా వారు జారీ చేసిన "సెగ్మెంట్ రిపోర్టింగ్" (AS-17) అకౌంట్స్ ప్రమాణాలు యొక్క అవసరమైన వివరాలు వర్తించవు.

విస్టా ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ కొరకు
సం/- దివాకర్ రెడ్డి ఎర్రబొమ్మనహల్లి,
డైరెక్టర్, డిఐఎన్ నెం: 08574891

ప్రదేశం:హైదరాబాద్,
తేది: 12.11.2020

# భవనం కూల్చివేత ఘటనలో ఉద్రిక్తత

- టౌన్ ప్లానింగ్ అధికారులపై అంబేద్కర్ బస్తీవాసుల రాళ్ల దాడి
- పోలీసుల జోక్యంతో శాంతించిన వైనం



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్‌లోని జిహెచ్‌ఎంసి స్థలంలో అక్రమ నిర్మాణాన్ని కూల్చడంపై బస్తీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చిన అధికారులపై రాళ్లు విసరడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వివరాలిలా ఉన్నాయి.. బంజారాహిల్స్‌లోని అంబేద్కర్ బస్తీలో జిహెచ్‌ఎంసి స్థలం అని బోర్డుపెట్టిన చోట ఒకరు మూడంతస్థుల భవనం కట్టారు. దీనిపై పక్కనే ఉన్న మోహన్‌రెడ్డి జిహెచ్‌ఎంసికి ఫిర్యాదు చేశారు. దాంతో టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ భవనాన్ని కూల్చేందుకు వచ్చారు. విషయం తెలుసుకున్న బస్తీవాసులంతా అక్కడికి చేరుకొని అధికారులపై రాళ్లు రువ్వారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ప్లానింగ్ అధికారులకు సమాచారం ఇచ్చాడని మోహన్‌రెడ్డి ఇంటికి వెళ్లి పూలకుండీలను ధ్వంసం చేశారు. బస్తీలో గొడవ జరుగుతుందని కొందరు స్థానికులు కార్పొరేటర్ విజయలక్ష్మికి ఫోన్‌లో తెలపగా, ఆమె ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళనకారులతో మాట్లాడి వారిని శాంతింపచేశారు. ఎన్నికల సమయంలో ఇలాంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో సమాధానం చెప్పాలని టౌన్ ప్లానింగ్ అధికారులను నిలదీశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో మొదటగా ఈ విషయాన్ని తెలియజేయాలని, ఆ తర్వాతే కూల్చివేత ప్రక్రియను ప్రారంభించాలని సూచించారు. బస్తీకి చెందిన ముగ్గురు మహిళలు ఆత్మహత్య చేసుకుంటామని కార్పొరేటర్, టౌన్ ప్లానింగ్ అధికారుల సమక్షంలోనే పెట్రోల్ పోసుకునేందుకు యత్నించగా స్థానికులు అడ్డుకున్నారు. చివరకు బంజారాహిల్స్ పోలీసులు అక్కడకు చేరుకుని స్థానికులతో మాట్లాడి శాంతింపజేశారు.

# కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు పరిష్కరించాలి

## తహశీల్దారు కార్యలయం ఎదుట రైతుల ఆందోళన



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని రాజాపూర్ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తహశీల్దారు ఎదుట ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా గద్దపాక పాలకవర్గ సభ్యులు మేచినేని శ్రీనివాసరావు మాట్లాడారు. గద్దపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రాజాపూర్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు, మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రం నుంచి కాంటాలు వేసిన రైతుల వడ్లను కేశవపట్నం శివారులోని శ్రీ వెంకటేశ్వర మాడ్రన్ రైస్‌మిల్లుకు పంపుతున్నారన్నారు. అయితే, మిల్లు యజమాని నల్ల కోమల్ రెడ్డి వడ్లను నాణ్యత లేదంటూ, కటింగ్ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి రైతులకు తగిన న్యాయం చేయాలని కోరారు.

**రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు : తహశీల్దారు**

అన్ని కొనుగోలు కేంద్రాల్లోనూ నిర్వాహకులు, రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే నోడల్ అధికారి నాగార్జునగౌడ్‌ను 9849710476 ఫోన్ ద్వారా సంప్రదించి ఫిర్యాదు చేస్తు పరిష్కారానికి కృషి చేస్తాం. సంబంధిత వ్యక్తులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మాతంగి ఐలయ్య, గద్దపాక పాలకవర్గం వైస్ చైర్మెన్ పిన్ రెడ్డి రవీందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు తోట్ల సదయ్య, రైతులు పాల్గొన్నారు.

# 16 నుంచి జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లులు ప్రారంభం

- దళారులను అనుమతించొద్దు : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 16 నుంచి 293 స్పిన్నింగ్, జిన్నింగ్ మిల్లులు ప్రారంభమవుతాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. పత్తి పంట కొనుగోళ్లలో దళారులు, వ్యాపారులను అనుమతించొద్దని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని కవాడీగూడ సిజిఒ కార్యాలయంలో సిసిఐ, నాఫెడ్, ఎఫ్‌సిఐ, తెలంగాణ [illegible] కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులతో ఆయన గురువారం సమీక్ష నిర్వహించారు. అనంతరం పిబిఐ డైరెక్టర్ జనరల్ వెంకటేశ్వర్‌తో కలిసి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పత్తి సేకరణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. పత్తి రైతులకు పూర్తి లాభసాటి ధర లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పత్తి సేకరణ కేంద్రంలో తేమ శాతాన్ని కొలిచే యంత్రాన్ని కచ్చితంగా అందుబాటులో ఉంచాలని సూచించారు. తొందరపడి తక్కువ ధరకు ప్రయివేటు వ్యాపారులకు అమ్ముకోవద్దని రైతులను కోరారు.

**LAURUS Labs**
Knowledge . Innovation . Excellence

## Laurus Labs Limited

**Registered Office:** Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531021, Andhra Pradesh
**Corporate Office:** 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana
**Phone:** +91 40 3980 4333; **Fax:** +91 40 3980 4320 | **Email:** secretarial@lauruslabs.com; **Website:** www.lauruslabs.com
**Corporate Identity Number: L24239AP2005PLC047518**

**NOTICE**

Further to the 'Notice of Record Date' dated October 30, 2020 by the Company pursuant to the declaration of Interim Dividend of Rs. 0.80 per share of face value of Rs. 2/- each for FY 2020-21 with a 'Record Date' as 'November 11, 2020', it is hereby informed to the shareholders that the Income Tax Act, 1961 (Act), as amended by the Finance Act 2020, mandates that dividends paid or distributed by Company after April 01, 2020 for Rs. 5,000/- or more shall be taxable in the hands of shareholders and the Company is required to deduct tax at source (TDS) from dividend paid to shareholders in accordance with the provisions of the Act.

The prescribed rates of TDS for various categories and the procedure for declarations are as follows:

**i) Resident Shareholder:**

| Particulars | TDS Rate |
|---|---|
| With PAN | 7.5% or as may be notified by the Government of India |
| Without/Invalid PAN | 20% or as may be notified by the Government of India |
| Submission of declaration in Form 15G or Form 15H | NIL |

For the above purpose, the shareholders are requested to update their PAN with the Company/RTA (in case of shares held in physical mode) and depository participants (in case of shares held in demat mode) to get the benefit of Lower TDS rate and to enable the Company to provide the TDS Certificates to the shareholders.

**ii) Non-Resident Shareholder:**

TDS Rate @20% plus applicable surcharge and Cess (OR) applicable Tax Treaty Rate under the Double Tax Avoidance treaty (DTAA) between India and their country of residence (whichever is lower), subject to the fulfillment of the following requirements:

The Non-resident shareholders are requested to provide the following documents to avail the tax treaty benefits by sending an email to secretarial@lauruslabs.com and einward.ris@kfintech.com on or before November 15, 2020:

- Declaration for "No Permanent Establishment" in India;
- Beneficial Ownership Declaration;
- Tax Residency Certificate (TRC) for FY 2020-21;
- Form 10F and
- Copy of Indian PAN (if available).

The above documents shall be e-mailed **on or before November 15, 2020** to secretarial@lauruslabs.com and einward.ris@kfintech.com with subject line: **(Unit-Laurus Labs Limited TDS Exemption Documents).**

Further, the shareholders whose email ids for all communications AND / OR Bank Account details for receipt of Dividend amount directly to the Bank Accounts, are not registered with their Depository Participants are hereby requested to register/update their email ids and Bank Account details with their respective Depository Participants.

For **Laurus Labs Limited**
Sd/- **G. Venkateswar Reddy**
Company Secretary

Place: Hyderabad
Date: November 12, 2020

epaper.prajasakti.com